నవతెలంగాణ మహబూబ్‌నగర్
1 బుధవారం 26 జూలై 2023



కొల్లాపూర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

మహబూబ్ నగర్ : ఈ నెల 30న కొల్లాపూర్ లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శిలు మన్సూర్ అలీ ఖాన్, సంపత్ కుమార్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ శుభం కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సభకి ప్రియాంక గాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతాదని తెలిపారు. పాలమూరు ప్రజా భేరి సభకు ఉమ్మడి జిల్లాలోని పార్టీ కార్యకర్తలను ప్రజలను భారీ ఎత్తున సమీకరించాలని తెలిపారు. ఈ సభలో మహిళా డిక్లరేషన్ పార్టీలో చేరికలు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నాయకుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు రావు, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్, నాగర్ కర్నూల్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీహరి, పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కొత్వాల్ పిసిసి ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పిసిసి కార్యదర్శి ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు.

' రోజువారి కూలీలతో మొక్కలు నాటాలి '

నవతెలంగాణ బాలానగర్



తుమ్మురు వర్షాలకు తడిసిన భూములలో రోడ్డు విరుపక్కలలో మొక్కలు నాటుతున్న ఉపాధి హామీ కూలీలు పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు, బాలనగర్ మండల పరిధిలోని నేరెళ్లపల్లి,. వాయుకుంట గ్రామాలకు వెళ్లే రోడ్లలో రోడ్డు విరుపక్కల మొక్కలు నాటుతున్నారు మండలంలో అన్ని గ్రామాలకు వెళ్లి రోడ్లన్నీటికి మొక్కలు నాటాలని ఉపాధి కూలీల తోపాటు రోజువారి కూలీలతో మొక్కలు నాటాలని ఎంపీడీవో తెలిపారు.

మంటల్లో మణిపూర్

మారణ హోమాన్ని సృష్టిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



మంటల్లో మణిపూర్ తగలబడుతుంటే అక్కడి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. అక్కడ జరుగుతున్న దారుణాన్ని యూరఫ్ పార్లమెంటులో చర్చకు రావడం అమెరికా అధ్యక్షులు స్పందించినా... భారత ప్రధాని మాత్రం మౌనం వీడటం లేదు. పార్లమెంటుకు రాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. . గుజరాత్‌లో హత్యలు చేసి అధికారంలోకి వచ్చినట్లుగా మణిపూర్‌లో ఊచకోతలు, మాన బంగాలకు పాల్పడి రాజ్యాధికారంలోకి రావాలని చూస్తున్నారు.70 వేల మంది అబద్రతతో శరణార్తి శిబిరాలలో తలదాచు కుంటున్నారు. ముగ్గురు మహిళలను వివస్త్రలను కిలోమీటర్ల కొద్ది నడిపించి అవమాన పరిచి అత్యాచారానికి పాల్పడి ఒకరిని చంపేయడం బీజేపీ మత విధానాలకు పరాకాష్ట .

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

బీజేపి నైజం బయట పడింది.



మణిపూర్‌లో మరణ మృదంగం చోటు చేసుకొన్నది. ఆర్ఎస్ఎస్, బీజేపి మూకలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు. సమస్యలు పరిష్కారం చేయాల్సిన పాలకులు ఆకృత్యాలు సమాజానికి తెలియకుండా ఉండటానికి నెట్ వ్యవస్థను తీసేశారంటే వీరి ప్రజాసామ్యం ఎలా ఉందో తెలుస్తోంది. ప్రజాస్వామ్య బద్దంగా పార్లమెంటులో చర్చ చేయాల్సిన ప్రధాని దొంగ చాటుగా తీరుగుతున్నారు.

సురేష్ ,
సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్‌నగర్

- హింసాత్మక ఘటనలపై బగ్గుమన్న పాలమూరు
- దేశభక్తి ముసుగులో ఆర్ఎస్ఎస్,బీజేపీల మారణకాండ
- మణిపూర్ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలి
- బాదితులకు రక్షణ కల్పించాలి
- సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు





మణిపూర్‌లో కారు వాషింగ్ వర్క్‌షాప్‌లో పనిచేసుకొని జీవనం సాగించే ఇద్దరు ఆదివాసి యువతులను వివస్త్రలను చేసి వెంటాడి మాన ప్రాణాలను బలితీసుకొన్న ఘటన పట్ల ఉమ్మడి పాలమూరు జిల్లా బగ్గుమన్నది. రెండున్నర నెలల క్రితం జరిగిన ఈ దురాగతం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే స్థితి నెలకొంది. మణిపూర్ ఘటన పట్ల పార్లమెంటులో మొధి స్పందించకపోవడం ఆయన మత తత్వ విధానాలకు పరాకాష్ట అని పలు పార్టీలు ప్రజాసంఘాల నుంచి ఆగ్రహావేశాలు వక్తం అవుతున్నాయి. వీరి ఆగడాలను అరికట్టి మణిపూర్ బాదితులకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇదేనా... దేశభక్తి



మాట్లాడితే దేశభక్తి అని చెప్పుకునే బీజేపీ ఆర్ఎస్ఎస్ వారికి మణిపూర్‌లో జరిగిన ఘటనతో వారి నైజం బయట పడింది. దేశ విదేశాలలలో మణిపూర్ ఘటనను నిరసిస్తున్నారు. కార్గిల్‌లో శత్రు దేశాలను గడగడ లాడించిన వీర సైనికుని భార్యను సైతం హింసించారంటే వీరు ఇంకెవరిని వదలి పెడతారు... వీరి ఆగడాలను ఏమనాలి. వీరిది ఒక దేశబక్తి అనవచ్చా. మే 4న వేల సంఖ్యలో గ్రామాన్ని చుట్టుముట్టి కుకీ కుటుంబాలను తరిమి వేయడం ఇద్దరు యువతులను బట్టలూడదీసి మృగాళ్లా హింసించి ఈడ్చుకెల్లారు. సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఇంత జరుగుతన్నా. కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణం.

ఎండి జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

అక్కడి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదు.



ఈశాన్య రాష్ట్రాలలో సైతం తమ పట్టు బింగించడానికే ఈ దుశ్చర్య కు పాల్పడ్డారు. వారి అధికార దాహం కోసం అక్కడి కుకీలను బలి చేస్తున్నారు.అక్కడ శాంతియుత వాతవరణం నెలకొల్పాలి. కుకీ తెగలకు రక్షణ కల్పించాలి. లేనిచో బిజేపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెబుతారు. చిన్న ఘటనలకు సైతం ఎగిసి పడే మోడి మణిపూర్ ఘటన పట్ల ఎందుకు స్పందించడం లేదు.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,
కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కల్వకుర్తి

' స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు బాలాగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం టిటిడి కళ్యాణ మండపం ముందు చేపట్టిన రిలే నిరాహార 30వ రోజుకు చేరింది. స్కూల్ సీపర్లకి కనీస వేతన ఇవ్వాలని, పర్మనెంట్ ఉద్యోగులకు గుర్తించాలని వాడు కోరారు. 30 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని చీమకుట్టినట్టు లేదని వారు విమర్శించారు. 60 70 సంవత్సరాల నుండి స్కూల్ సీపర్లుగా పని చేస్తూ వందలాది మంది చనిపోవడం జరిగిందన్నారు. వారికి ఎలాంటి న్యాయము జరగలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనైనా స్కూల్ స్వీపర్ల బతుకులు మారుతాయని అనుకుంటే దిక్కులేని పక్షుల్లాగా రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని వారు ఆరోపించారు. స్కూల్ స్వీపర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో పని బంద్ చేసి రోడ్ల మీదకు వచ్చి సమ్మెలు చేస్తుంటే స్థానిక మంత్రులు గాని విద్యాశాఖ మంత్రి గాని ముఖ్యమంత్రిగా రూ పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేయటానికి ఆయన అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సీపర్లు చెన్ రాయుడు, ఘటన బాలరాజు, జయమ్మ, అలివేలు, వెంకటేశ్వరమ్మ ,సత్యమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జడ్పీటీసీ హర్షం

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ జాతీయ రహదారి నుంచి కల్వకుర్తి రహదారి వరకు గంగాపూర్ వయా పెద్దరేవల్లి వరకు గల సింగల్ రోడ్డును రోడ్లు భవనాలు శాఖ ఆధీనంలో ఆధీనంలో డబల్ రోడ్డుగా 56.00 కోట్లు నిధులతో మంజూరు చేయించిన ఎమ్మెల్యే డా. లక్ష్మా రెడ్డి మంగళవారం తమ చాంబర్లో ఛాంబర్‌లో మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకులు ఈ రోడ్డు ను పట్టించుకోలేరు, తెలంగాణ వచ్చిన తర్వాతే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారి సహకారముతో అనేక గ్రామాల, తండల మట్టి రోడ్లు బిటి రోడ్లు గా మార్చిన ఘనత ఎమ్మెల్యే గారికే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో సర్పంచుల సంగం అధ్యక్షులు తిరుపతి నాయక్, ఎంపీటీసీ వెంకట్ రామ్ నాయక్, గురుపాదం, రాష్ట్ర గిరిజన నాయకులులక్ష్మణ్ నాయక్,. గణేష్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం మహిళకు ప్రత్యేక వైద్యం

నవతెలంగాణ - మిడ్జిల్

ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్యం ప్రభుత్వం అందిస్తున్నట్లు డాక్టర్ మణి ప్రియా తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్య, సూపర్వైజర్ మరియమ్మ హెల్త్ అసిస్టెంట్ దేవయ్య, జంగయ్య, ఏఎన్ఎం జ్యోతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురువ యాదవులకు గొర్రె పిల్లల పంపిణీ

నవతెలంగాణ - బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చరకల్ గ్రామంలో గొల్ల కురుమ యాదవ సోదరులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న గొర్రె పిల్లలను గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్ గౌడ్ మంగళవారం గ్రామ గొల్ల కురుమ యాదవ సోదరులకు అందించారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ కార్తీక్, ఏఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం,గ్రామ గొల్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణయ్య, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్,శేఖర్, రాఘవేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

15 మంది ద్విచక్ర వాహనదారులకు జరిమానా

నవతెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. జిల్లాలో పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 15 మంది ద్విచక్ర వాహన చోదకులు పట్టుబడ్డారని తెలిపారు. వీరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు హాజరు పరచగా డి నిర్మల ఇంచార్జి జడ్జి ఒక్కరికి 4000/-, ముగ్గురికి 3500/- ఇద్దరికి 3000/-, ఆరుగిరికి 2500/- మరియు ముగ్గురికి 2000/- చొప్పున మొత్తం 41,500/- నగదు జరిమానా విధించినట్లు తెలిపారు. మొదటి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విష పాముల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

మిడ్జిల్ : విష పాముల పట్ల ప్రతీ విద్యార్థి జాగ్రత్తగా ఉండాలని అన్ని పాములు విష పాములు కావని విద్యార్థులకు విష పాములపైన అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సదాశివయ్య గారి ఆధ్వర్యంలో సర్వ రక్షత రక్షిత అనే కార్యక్రమంలో ఆమె ముఖ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో విద్యార్థిని అదృశ్యం

గండీడ్ : విద్యార్థిని అదృశ్యమైన ఘటన మండల పరిధిలోనిసల్కర్ పేట్ గిరిజన మినీగురుకులంలో చోటు చేసుకున్నది.పంచాంగల్ తండాకు చెందిన 5వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని మంగళవారం ఉదయం 8:30 సమయంలో గురుకులం నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిందని ప్రిన్సిపల్ పద్మ తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వాళ్ల చిన్నమ్మ మొయినాబాద్ దగ్గర ఉన్నట్లు సమాచారం లభించిందని,తనకు హాస్టల్లో ఉండటం ఇష్టం లేనందున వెళ్లినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి ఇద్దరు మృతి

జడ్చర్ల టౌన్ : జడ్చర్ల మండలం కొండేడు గ్రామంలో ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం పోలానికి వెళుతున్న క్రమంలో ఇద్దరు యువతులు స్వాతి, అనుష లు ప్రమాదవశాత్తు దుందుభి వాగులోనీట మునిగి చనిపోయారు, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు దుందుభి వాగు ఉధృతంగాప్రవహిస్తుంది వాగు దాటుతున్న క్రమంలో లోతు తెలియని అమ్మాయిలు ఇద్దరు కాలుజారి నీటిలో పడ్డారు ఇద్దరికీ కూడా ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు పోలీసులకు సమాచారం ఇచ్చారు సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నర్సింలు గౌడ్ గారు పరిశీలించారు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాగులు, ఉధృతంగా ప్రవహిస్తాయి కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

భార్య భర్తల గొడవ..భర్తపై కేసు నమోదు

నవతెలంగాణ-గండీడ్

భార్యను కొట్టిన భర్త పై కేసు నమోదైన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై సురేష్ తెలిపిన కథనం జక్లపల్లి గ్రామానికి చెందిన కుర్వ శ్రీశైలమ్మ అదే గ్రామానికి చెందిన మాధవులు నాలుగు సంవత్సరాల క్రితం వివాహమై,ఇద్దరు పిల్లలు ఉన్నారని, కొద్ది రోజులుగా భర్త మద్యానికి బానిసై, ఇంటిని పట్టించుకోవడంలేదని,18వ తేదీ న భర్తను నిలదీయగా నాకే ఎదురుమాట్లాడతావా అని,చేతుపై వాతలు పెట్టి, కర్రతో కొట్టి కిందపడేసి తన్నినాడని,భార్యఫిర్యాదుతో భర్త పై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సైతెలిపారు.

నేను వస్తా బిడ్డ సర్కారు దవాఖానకు

- ప్రతి మంగళవారం జనరల్ హాస్పిటల్ లో కార్డియాలజీ సేవలు
- ఉచిత గుండె వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సమైక్య రాష్ట్రంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనేలా వైద్యం ఉండేదని... ఇప్పుడు వైద్యం కోసం సర్కారు దవాఖానకు మాత్రమే వస్తాను అనేలా వైద్యరంగంలో మార్పులు వచ్చాయని ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమైందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పురావస్తు, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇకపై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రతి మంగళవారం గుండె వైద్య నిపుణులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మంగళవారం అయన మహబూబ్ నగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మహబూబ్ నగర్ వైద్యరంగంలో ఎంతో మార్పులు వచ్చాయన్నారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని వైద్య కళాశాలలు ఉన్నాయని, జిల్లాకు ఒక వైద్య కళాశాల ఉన్న చరిత్ర తెలంగాణకే ఉందని తెలిపారు. 70 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన గత ప్రభుత్వాలు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 ప్రభుత్వ కళాశాలలు మాత్రమే ఉండేవని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని, కరోనా సమయంలో చాలామంది హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్అయి మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో మహబూబ్ నగర్ ప్రధాన ఆస్పత్రిలో కేవలం 15 మంది డాక్టర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు వారి సంఖ్య 130 నుండి 140 పెరిగిందని, ఒక ల్యాబ్ టెక్నీషియన్ నుండి 43 మందికి, ఒక ఫార్మసిస్టు నుండి 40 మందికి, 30 మంది నర్సుల నుండి 350 వరకు పెంచడంతోపాటు, అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, కలెక్టర్ రవి నాయక్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ డా జీవన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా. భాస్కర్, ప్రఖ్యాత కార్డియోథొరాసిక్ సర్జన్ డా. దాసరి ప్రసాద్ రావు, సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డా. దామెర శేషగిరిరావు, కార్డియాలజిస్ట్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మి, మల్లేష్, సత్యం యాదవ్, కౌన్సిలర్లు, అధికారులు, వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ బహిరంగ సభలో మహిళా డిక్లరేషన్

- 30 జరిగే బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరు
- ఉమ్మడి జిల్లా నుండి 3 లక్షల మందితో సభ
- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఈనెల 30 జరిగే బహిరంగ సభకు ఉమ్మడి జిల్లా నుండి 3 లక్షల మంది హాజరు కానున్నారు. ఈసభకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరై మహిళా డిక్లరేషన్‌ను ప్రకటించనున్నారని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శివం పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన సిఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు.వందలాది మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ లక్ష్యం నెరవేర లేదన్నారు. ప్రజలను మోసం చేసి రాజ్యాంగాన్ని కూనీ చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి పంపాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్య మంత్రి పాత వాగ్దానాలు మరిపించి కొత్తవాటిని ప్రకటిస్తున్నారని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలలో నిరుద్యోగ బృతి, రుణమాఫి , దళితులకు రెండు ఎకరాల భూమి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాంత యువత చనిపోవడాన్ని చూసి చలించిపోయిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని గుర్తుచేశారు. అందుకే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి ఆమెకు బహుమానంగా ఇద్దామని ఆయన పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపి మల్లు రవి,ఎఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ,డీసీసీ అధ్యక్షులు జి. మధుసుదన్‌రెడ్డి, గద్వాల జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు అభిలాష్‌రావు, నారాయణపేటజిల్లా అధ్యక్షులు శ్రీహరి పాల్గొన్నారు.

' మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరాఫ్ చేయాలి '



మహబూబ్ నగర్ : మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరాఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్ ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పద్మ అన్నారు. మంగళవారం వామపక్ష పార్టీల ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ఆ పార్టీల జిల్లా కార్యాలయాల నుంచి ర్యాలీగా వచ్చి తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మరణ హెూమానికి బీజేసీ ఆర్ఎస్ఎస్ ప్రధాన సూత్రధారున్నారు. మే 2న మణిపూర్ రాష్ట్రంలో మహిళలని చూడకుండా ఆ రాష్ట్రంలో సభ్య సమాజం సిగ్గు పడాల్సిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడిందన్నారు.గత మూడు రోజుల నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో ప్రతిపక్షాలన్నీ మణిపూర్ ఘటన పైన ప్రధాని నోరు విప్పా లేదన్నారు. మణిపూర్ రాష్ట్రాన్ని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు.దోషులను కఠిణంగ శిక్షించాలి. దేశంలో మహిళల రక్షణ చట్టం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి రాజ్ కుమార్ ,కడియాల మోహన్, అనురాధ, ప్రశాంత్, భరత్,పాండు సంగీత, శివమ్మ, సీపీఐ నాయకులు సంతోష్ శ్రీను వెంకటేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని అలాగే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి సీపీఐ(ఎం) , సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జడ్చర్ల తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ కూడలిలో వామ పక్షాల ఆధ్వర్యంలో నిరసన చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలె జగన్, నాయకుడు కృష్ణ, సీపీఐ నాయకులు పరశురాం, సత్తయ్య, లక్ష్మీదేవి,ఎండి మున్నా, సాయిలు ,జంగయ్యమన్సూర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

30న బీఆర్ఎస్ సదస్సు

మిడ్జిల్ : ఈనెల 30న టిఆర్ఎస్ యూత్ సదస్సును జయప్రదం చేయడానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువకులు తరలిరావాలని బి.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షులు పట్నం బంగారు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ మండల యూత్ వరకు నిర్వహించిన కార్యకర్త సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువత సదస్సును జయప్రదం చేయడం కోసమే సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు నవీన్ చారి,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్,ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్, యువత మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్,ఉప సర్పంచ్ తిరుపతి నాయక్,వార్డ్ మెంబర్ శ్యామ్,యు మండల నాయకులు మల్లేష్,ప్రేమ్ కుమార్,అన్ని గ్రామాల యువత అధ్యక్షులు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ , లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

బాలానగర్ : వీటి డబుల్ రోడ్డు మంజూరు చేసినందుకు గను 14 గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాలానగర్ మండల కేంద్రంలో మంగళవారం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు బాలానగర్ జాతీయ రహదారి నుండి పెద్దరే వెళ్లి తిరుమలగిరి మీదుగా గంగాపూర్ కల్వకుర్తికి వెళ్లే హైవే వరకు 28 కిలోమీటర్లు 56 కోట్లతో మంజూరు కావడం ఎంతో శుభసూచకమని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. బీటీ రోడ్డు మంజూరు కావడంతో 14 గ్రామాల ప్రజలకు సౌకర్యంగా కలుగుతుందని ఆయన అన్నారు .ఎన్నో ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న సింగల్ రోడ్డు డబల్ రోడ్డు కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు అభిమానులు సమావేశంలో పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ - మిడ్జిల్



గ్రామపంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని వారి సమస్యలను ప్రభుత్వము పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం 20వ రోజు వివిధ రూపాలలో నిరసన తెలిపారు. . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు మైబు నారాయణ, వెంకటయ్య, అచ్చలయ్య ,నారాయణ యాదమ్మ మాసమ్మ ,మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల పనివేళలల మార్పు ఉత్తర్వులు ఉపసంహరించాలి : యూటీఎఫ్

మహబూబ్‌నగర్ : ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ఉదయం 9.00 బదులు 9.30 గంటలకు ప్రారంభించటం అశాస్త్రీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ ఒక ప్రకటనలో అభిప్రాయ వ్యక్తం చేశారు. పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్ హెూల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పనివేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయటం విచారకరం అన్నారు. ఈ మార్పు కొద్దిమంది ఉపాధ్యాయులకు ఉపయోగపడవచ్చునేమో కానీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపుతోందని తెలిపారు. కనుక రాష్ట్ర విద్యా శాఖ పాఠశాలల పనివేళలల మార్పుపై అశాస్త్రీయంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వాడవాడల్లో కదం తొక్కిన పాదయాత్ర

- జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి.
- ప్రజాహిత పాదయాత్ర జనమే జనం



బాలానగర్ : ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి నియోజకవర్గంలో బాలానగర్. నవ పేట. రాజాపూర్, జడ్చర్ల. మిడ్జిల్ గ్రామ మండలాలలో ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి ప్రజాహిత పాదయాత్ర కార్యక్రమం రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చరికల్ .రాజాపూర్ మండల కేంద్రాల్లో మంగళవారం ప్రజాహిత పాదయాత్ర కార్యక్రమానికి జనం అత్యధిక సంఖ్యలో నీరాజనం పలికారు . అనంతరం జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ నేను ఓట్ల కోసం రాలేదు మీ సమస్యలు తెలుసుకోవటానికి గ్రామాలలోని తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నానని ఆయన అన్నారు. డబల్ బెడ్ రూములు లేక 100 డేస్ పనులు సక్రమంగా లేక వాడవాడకు సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన అన్నారు. ఇప్పటికి గ్రామాలలో డబల్ బెడ్ రూములు లేకపోవడంతో ఊరు పురు పురుషలోనే ప్రజలు కాలము గడుపుతున్నారని ఆయన అన్నారు. ప్రజలారా ప్రజలారా అభివృద్ధి చూసి ఓటేయండి అని ఆయన అన్నారు.

అభివృద్ధికి రూ. కోటి 24లక్షలు మంజూరు

నవ తెలంగాణ -వీపనగండ్ల

మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధి పనులకు ఎస్‌డీఎఫ్, కోటి 24 లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామానికి రూ.24లక్షలు, వల్లభాపురం తండా 4లక్షలు, గోపాల్‌దిన్నె 12లక్షలు, సంపత్‌రావుపల్లి 12లక్షలు, గోవర్ధన గిరి 22లక్షలు, బొల్లారం 15లక్షలు, కల్వరాల 10లక్షలు, పుల్గర్‌చర్ల 10లక్షలు, రంగవరం 5లక్షలు, తూముకుంట 10లక్షలు గ్రామాల అభివృద్ధికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నిధులు మంజూరు చేశారన్నారు. సమావేశంలో ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణగౌడ్ ఉన్నారు.



పాలిసెట్ స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 27న సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడుతాయని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.కే.శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న నిర్వహించే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు ఒరిజినల్ ధ్రువ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. సీటు కేటాయించిన వెంటనే ఫీజు రూ.6,180 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కౌన్సిలింగ్‌కు వచ్చే విద్యార్థినులు పదో తరగతి మెమో, పాలీసెట్ 2023 ర్యాంక్ కార్డ్ (అర్హత సాధించిన వారు), ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు-3, పదో తరగతి టీసీ, బోనాఫైడ్ కండక్ట్ సర్టిఫికెట్ కచ్చితంగా తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు.

నిందితుడికి జైల్, జరిమాన

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సెకండ్ క్లాస్ న్యాయస్థానం నందు మంగళవారం రెండు దొంగతనాల కేసులకు సంబంధించి నిందితుడైన బోయ మన్యంకు స్థానిక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎస్.శిరీష నిందితుడికి ఒక సంవత్సరము 4నెలల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించడం జరిగింది.

మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలి

- వామపక్షాలు, మైనార్టీ సంఘాల పిలుపు



నవతెలంగాణ -వనపర్తి

మణిపూర్ రాష్ట్రంలో కుకిలు నివసిస్తున్న ప్రాంతాన్ని అంబానీ ఆదానీలకు అప్పజెప్పే కుట్రలో భాగంగా 4 నెలలుగా మైనార్టీ, క్రిస్టియన్లపై దాడులు చేస్తూ మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం, హత్యలకు కారణమైన మణిపూర్ ముఖ్యమంత్రి వీరేందర్ సింగ్‌ను బర్తరపు చేయాలని వామపక్షాలు, మైనార్టీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మణిపూర్ ఘటనలను నిరసిస్తూ మదనాపూర్ మండల కేంద్రంలో వామపక్షాలు, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో 100మందికి పైగా హత్యలు చేసిన అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం పథకం ప్రకారం మణిపూర్‌లో దాడులకు పాల్పడుతుందన్నారు. ఈ మతోన్మాద దాడులకు పాల్పడుతున్న వారిని చట్ట ప్రకారం శిక్షించాలని ఈ సంఘటనపై ప్రధానమంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాష్ట్రపతి స్పందించి చర్యలు తీసుకోవాలని బాధ్యులను శిక్షించాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జీ.ఎస్.గోపి, ఎస్.రాజు, ఎస్సీ శ్యాంసుందర్, బుచ్చన్న, ప్రజాపంత జిల్లా నాయకులు అరుణ్‌కుమార్, రాజన్న, రాజు, సామేలు, కురుమన్న, ప్రేమరత్నం, అలీషేక్, సీపీఐ నాయకులు అబ్రహం, శ్యాంసుందర్, భాస్కర్, కుతుబ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రశాంత్‌రెడ్డి, కార్యకర్తలు, అమరచింత ఎం.బీ.కర్మెల్ చర్చ్ పాస్టర్ హ్యాపీపాల్, సంఘం యువకులు, మైనార్టీ ముస్లిం యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హింసకాండను అదుపు చేయాలి..

మణిపూర్‌లో చెలరేగుతున్న హింసకాండను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అదుపు చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి టౌన్ కార్యదర్శి డి.కుర్మయ్య డిమాండ్ చేశారు. మణిపూర్ సంఘటనకు నిరసనగా సీపీఐ(ఎం) టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మళ్లీ చోటు చేసుకోకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యత వహిస్తూ మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలన్నారు. రెండు జాతుల మధ్య తలెత్తిన సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మదన్, గట్టయ్య, రమేష్, జి.బాలస్వామి, నందిమల్ల రాములు, గంధం కురుమయ్య, గోపాలకృష్ణ, మద్దిలేటి, ఎత్తం మహేష్, ఎత్తం విష్ణు, రత్నయ్య, బంకలి కురుమయ్య పాల్గొన్నారు.

బీజేపీ ప్రోద్బలంతోనే హింసాకాండ..

మణిపూర్‌లో రెండు తెగల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ బీజేపీ ప్రభుత్వాల ప్రోద్బలంతోనే హింసకాండ కొనసాగుతోందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. హింసకాండను ఆపాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వీకేర్ హాస్పిటల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, వెంకటేష్, లక్ష్మయ్య, సాయిలు, రాముడు, నాగశేషి, రామచందర్, రమేష్ పాల్గొన్నారు.

వామపక్షాల నిరసన..

ఆత్మకూరులో.. : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో మణిపూర్ ప్రాంతంలో జరిగిన సంఘటనకు నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆత్మకూరు పట్టణంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తానందు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శ్రీహరి, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్, మోషే, దామోదర్, నరసింహశెట్టి, శివరాములు, భారతీయుడు, అంజి, ఖాజా పాల్గొన్నారు.,





అమరచింతలో.. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనకు నిరసనగా అమరచింత పట్టణంలోని వామపక్షాల ఆధ్వర్యంలో ప్రధాన కూడలి గుండా ర్యాలీ నిర్వహించి పాతబస్టాండ్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే.ప్రశాంత్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి.ఎస్.గోపి, ఎస్.రాజు, శ్యాంసుందర్, బుచ్చన్న, ప్రజాపంథా నాయకులు సామెల్, కురుమన్న, ప్రేమరత్నం, అలీషేక్, సీపీఐ ఎం.ఎల్. ప్రజాపంతా పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు అరుణ్‌కుమార్, వనపర్తి డివిజన్ నాయకులు సి.రాజు, అమరచింత మండల కార్యదర్శి కే.రాజన్న, సీపీఐ మండల కార్యదర్శి, జిల్లా నాయకులు అబ్రహం, భాస్కర్, మైనార్టీ, ముస్లిం యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాంతిని నెలకొల్పండి..

కొత్తకోటలో : మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని హింసకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శివ, కొండన్న, శ్యాంసుందర్, రాజు, డేవిడ్, కురుమన్న, శిరీష, సుశీల, సుగుణమ్మ, పద్మమ్మ, మన్నెమ్మ, సరళ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి..

పానగల్‌లో : పాన్‌గల్ మండల కేంద్రంలో గిరిజన సంఘం, ఐద్వా మహిళా సంఘం, సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాల్యానాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పాన్‌గల్ మండల కన్వీనర్ సూర్యవంశం రాము, చిట్టెమ్మ, నాగమ్మ, నాగమణి, బాలమ్మ, శంకరమ్మ, రాజు, బాలస్వామి, సుగ్రీవుడు, కసన్ పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ పండుగ



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ కేంద్రంలో మంగళవారం పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో బోనాలు ఎత్తుకొని అమ్మవారి దేవాలయానికి బారులు తీరారు. ఇది కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణంగౌడ్, ఆలయ నిర్వాకులు వెంకటేశ్వరరెడ్డి, తాటికొండ రమేష్, జి.రాములు, విష్ణు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వీరారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో దివంగత మాజీ ఎమ్మెల్యే కె.వీరారెడ్డి 76వ జయంతి వేడుకలు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి కుమారు కె.ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఐదోవార్డు అంబేద్కర్ కాలనిలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షులు మంజుల, విజయలక్ష్మి, జిల్లా నాయకులు గంగాధర్‌గౌడ్, మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, నాయకులు వినయ్‌కుమార్‌రెడ్డి, మధు, మాజీ జడ్పీటీసీ బాలకిష్టన్న, గణేష్, శ్రీనివాసులు, వెంకటన్న, హరీష్‌గౌడ్, రవీందర్, గోపాల్ పాల్గొన్నారు.

ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగమేళ

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం దగ్గర గల సరస్వతి శిశు మందిర్ నందు ఈనెల 28న ఉదయం 10.30గంటలకు ఉద్యోగమేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహమ్మద్ జానీపాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేళలో బజాజ్ అలియన్స్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేల్స్ ఆఫీసర్, అలియన్స్ బెండర్స్, డీష్టిలర్స్, ట్రైనర్ లైన్ సూపర్‌వైజర్‌గా పని చేయుటకు 180 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారని, నిరుద్యోగ అభ్యర్థులు 18-45 వయసు గలవారు తమ సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డు, బయోడేటా ఫారంతో పీఎంకేకే సెంటర్ సరస్వతి శిశు మందిర్‌కు హాజరు కావా లని ఎన్నికైన అభ్యర్థులకు పోస్టుల వారీగా నెలకు రూ.11-25వేల వరకు జీతం ఇవ్వబడు తుందని, టెన్త్, ఇంటర్, డిగ్రీ, బీ-టెక్ అర్హత, ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, ఫోన్ నెంబర్ 9948568830, 9550205227, 9912605 5 08 లను సంప్రదించాలని తెలిపారు

కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

- ఒంటి కాలుపై నిలుచుని జిపి కార్మికుల నిరసన



నవ తెలంగాణ -వనపర్తి

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం ఒంటి కాలిపై నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జీపీ కార్మికుల సమ్మె 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన రూ.26వేలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామచంద్రయ్య, నాయకులు హనుమంతు నాయక్, కృష్ణయ్య, పెంటయ్య, నారమ్మ, మోహన్ పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు..

రేవల్లిలో : రేవల్లి మండల కేంద్రంలో గ్రామ పారిశుద్ధ కార్మికులు సమ్మె మంగళవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. మాజీ మంత్రి చిన్నారెడ్డి సమ్మెకు మద్దతు తెలిపి, మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పర్వతాలు, మాజీ జడ్పిటీసీ రాజేశ్వర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలుయాదవ్, గోవర్ధన్‌రెడ్డి, గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వాడల వెంకటేష్, మధు, సురేష్, అంకుర్ కృష్ణ, లక్ష్మయ్య, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

దున్నపోతుకు వినతి..

కొత్తకోటలో : కొత్తకోట మండలం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె మంగళవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. సమ్మె కొనసాగిస్తున్న కూడా పట్టించుకోని ప్రభుత్వం తీరుకు నిరసనగా కొత్తకోట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులందరూ దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడారు. కార్యక్రమంలో భాస్కర్, కరీం, బోజ్జన్న, నగేష్, రవి, తిరుపతి, గోపాల్, ఉమాదేవి, అలివెల, మారెమ్మలు, తదితరులు పాల్గొన్నారు.





సమ్మె కొనసాగిస్తాం..

-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ

పాన్‌గల్‌లో : మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏపీ ఆధ్వర్యంలో 20వ రోజు సమ్మె సీఐటీయూ మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్షతన నిర్వహించారు. సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మద్దిలేటి, గ్రామపంచాయతి జేఏసీ నాయకులు సుబ్బయ్య, సుగ్రీవుడు, బాలస్వామి, రంగస్వామి, కురుమయ్య, వెంకటయ్య, రాజు, నాగమ్మ చిట్టెమ్మ నాగశేషమ్మ నాగమణి పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ముందు నిరసన..

వీపనగండ్లలో.. : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రానికి చెందిన వెంకటంపల్లి బోయ నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల నాయకులు ముంత మల్లయ్యయాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. మృతుడి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ -రేవల్లి

మండలం పరిధిలోని గౌరిదేవిపల్లి గ్రామానికి చెందిన యాతం లక్ష్మీ అనే యువతి అదృశ్యమైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో విశ్వవికాస్ కాలేజీలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నా లక్ష్మీ సోమవారం కాలేజీకి వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పలు చోట్ల ఆమె కోసం వెతికినా ఆచూకి లభించలేదు. మంగళవారం తండ్రి యాతం కుర్మయ్య రేవల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ శివకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



ఫోన్ రికవరీ..

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణ కేంద్రానికి చెందిన వంశీధర్ జూన్ 8వ తేదీన తన యొక్క మొబైల్ ఫోన్ పోయిందని ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్‌లో అప్లై చేయగా ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పోలీసులు అట్టి పోర్టల్ ద్వారా గద్వాల్‌లో టెస్ట్ చేసి రికవరీ చేశారు. మంగళవారం ఎస్ఐ నరేందర్ బాధితుడు వంశీధర్‌కు మొబైల్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రజలు ఎవరైనా తమ సెల్‌ఫోన్ దొంగలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబరు వైపు సెట్ లో వెళ్లి పూర్తి వివరాలు పొందుపరిచినట్లయితే త్వరగా వారి మొబైల్ ను పట్టుకోవడం జరుగుతుందని, ప్రజలు ఇట్టి అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

గ్రామపంచాయతీ కార్మికులకు వర్తిస్తున్న మల్టీ పరస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు సిద్దయ్య, కార్యదర్శి చంద్రయ్య, గ్రామపంచాయతీ కార్మికులు ఆనంద్, బిచ్చన్న, కే.నరసింహ, జి.గణేష్, ఎస్.రాములు, జంబులు, రాజు, బాలమ్మ, ఉదయ్ కుమార్, ఏ.మల్లేష్, నాగేంద్రమ్మ, చెన్నమ్మ, జలాల రేణుక, నిరంజనమ్మ, మద్దిలేటి, రవి, రాఘవేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



నారాయణపూర్ గ్రామానికి బస్సు

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు..

నవ తెలంగాణ -వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి హైదరాబాద్ వయా సదన్ నుండి బస్సు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అంజీ నాయక్ ఆధ్వ ర్యంలో గ్రామస్తులు హైదరాబాదు నుండి గ్రామానికి బస్సు నడపాలని మహేశ్వరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తుల వినతి మేరకు డిపో మేనేజర్ మంగళవారం హైదరాబాదు నుండి బస్సును గ్రామానికి నడిపేందుకు అనుమతులు జారీ చేయడంతో బస్సు గ్రామానికి విచ్చేసింది.. ఈ సందర్భంగా గ్రామస్తులు బస్సు డ్రైవర్, కండక్టర్లకు శాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పూజలు చేసి బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ , శ్రీను నాయక్ , తారా సింగ్ నరసింహ, తదితరులున్నారు.



యువతకు ఉద్యోగ కల్పనకు ప్రత్యేక యాప్

కొత్తకోట : నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పత్యేక వెబ్‌సైట్ యాప్ తీసుకొచ్చి ఉచిత సమాచారంతో పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు ఆన్‌లైన్ నిర్వహిస్తున్నాడని బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు శ్రీనుజి అన్నారు. మంగళవారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 21 చెక్ డ్యామ్‌లు నిర్వహించడం ద్వారా జలకళ సంతరించుకుందన్నారు. ఇటీవల చిన్నచింతకుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఇది వరకు నియోజకవర్గ యువతకు ఉద్యోగ కల్పనకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ నియోజకవర్గంలో లేని విధంగా చెక్ డ్యామ్‌లు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరె క్టర్ బాలకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నెహ్రూ, కో-ఆప్షన్ సభ్యుడు వసీం, యువ నాయకులు శాంతిరాజు, కిరణ్, రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ శ్యాం, మున్సిపాలిటీ టౌన్ ప్రెసిడెంట్ చింటూ, జనంపల్లి రాకేష్, కొమ్ము అమర్, జేమ్స్ కళ్యాణ్, అనిల్, జనంపల్లి రాకేష్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -రేవల్లి

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యలయం దగ్గర మంగళవారం వీఆర్ఏలు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర మొత్తంలో కేబినెట్ బేటిలో వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటూ జీవోలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్ఏలు సంతోషంతో వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాములు, యాదగిరి, కిష్టయ్య, వెంకటస్వామి, రాముడు, కోటయ్య, బుచ్చయ్య, శివకుమార్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో... : ఆత్మకూరు పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర వీఆర్ఏలకు పే-స్కేలు జీవో ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కే.గోవిందు, బి.శ్రీనివాసులు, నాగేంద్రం, గట్టన్న, కే.శ్రీను, పరశురాం, మాసన్న, మల్లేష్, నాగరాజు, రాము, నాగన్న పాల్గొన్నారు.

వీపనగండ్లలో.. : వీఆర్ఏల రిగులైజేషన్ చేసినందుకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీఎం చిత్రపటానికి వీఆర్ఏల, మండల సంఘం అధ్యక్షులు బిజ్జు, పరమేష్ ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో తరతరాలుగా పనిచేస్తున్నటువంటి వీఆర్ఏలను రెగ్యులైజేషన్ చేస్తూ జీవో ఇచ్చిన శుభ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి నాగలక్ష్మి, వీఆర్ఏలు పావని, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవ తెలంగాణ- వంగూరు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు. వంగూరు మండలంలోని రంగాపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉల్పర మొల్గర మధ్య దుందుభి వాగు పై వంతెన నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరు అయిందన్నారు . దేవాలయ కాంప్లెక్స్ నిర్మాణం, కంపౌండ్ వాలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని, గ్రామంలోని యువత కోసం గ్రౌండ్ కి కావలసిన సదుపాయాలు కల్పిస్తానని, గ్రామస్తులంతా ఒక ఐక్యతగా నిలబడితే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఇతర గ్రామాలకు ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.ఉల్పర మొల్గర మధ్య దుందుభి వాగు పై వంతెన నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లు వేసి వంతెన నిర్మాణం పనులు వేగవంతంగా చేసి రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత ఝాన్సీ తాండ సర్పంచ్ తార ఎంపీపీ భీమమ్మ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, వైస్ ఎంపీపీ సంధ్యా , కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్ రెడ్డి, లాలు యాదవ్ నరసింహారెడ్డి మండల కో- ఆప్షన్ సాదిక్, మండల నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

నవతెలంగాణ- కందనూలు



ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ గ్రందలయంలో ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీనీ ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో 4 కంప్యూటర్స్ ఎర్పాటు చేసి డిజిటల్ లైబ్రరీ నీ నాగర్ కర్నూల్ యువతకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.అతి కొద్ది రోజుల్లో 2 కొట్ల రూపాయలతో కొత్తగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న గ్రంధాలయ పనులు పూర్తి చేసి యువతకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ హన్మంత్ రావు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కందనూలు : నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో అంచనా వ్యయం 1 కోటి 20 లక్షల రూపాయలతో 5 చోట్ల 1400 మీటర్ల పొడవు కొత్తగా వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు 2వ వార్డులో సుమారు 1 కోటి 20 లక్షల రూపాయలతో 1400 మీటర్ల పొడవు కొత్తగా సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించము అని తెలిపారు, వర్షాభావ పరిస్థితుల్లో వారం 10 రోజుల్లో పని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. నాగర్ కర్నూల్ పట్టణంలో పెద్దఎత్తున అన్ని వార్డులో సీసీ రోడ్లు నిర్మిస్తున్నాము అని తెలిపారు,రోడ్డు వెడల్పు ఎక్కడైనా తగ్గితే ఆ ప్రదేశంలో ఉన్న ఇంటి వాళ్ళతో మాట్లాడి ఒప్పించి వెడల్పు తగ్గకుండా వెయ్యాలి అని సూచించారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎస్సి, ఇంటర్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలను పెంచాలి

కందనూలు : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో ఈ విద్యా సంవత్సరం(2023-24)లో 10వ తరగతి, ఇంటర్‌లో చేరడానికి జులై 10 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని డిఈవో గోవిందరాజులు అన్నారు. మంగళవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు కేజీబీవీల ప్రత్యేక అధికారులతో ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఓపెన్ స్కూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కుమార్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాఠశాల స్లీపర్స్ సమ్మె

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు దగ్గర జరుగుతున్న టువంటి స్కూల్ స్వీపర్స్ సమ్మెను ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ గత 30 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టిన కూడా అనిపించడం లేదన్నారు. జిల్లా పరిషత్ మండల పరిషత్ కు స్కూళ్లలో పని చేస్తున్న స్వీపర్సు దుర్బరమైన జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కారదర్శి బండి లక్ష్మీపతి,బి, శ్రీనివాసులు, చిన్నపాగ శ్రీనివాసులు, స్లీపర్స్ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, యాదగిరి గౌడ్, వెంకటయ్య , గౌడ్ స్కూల్ స్లీపర్స్ సిబ్బంది తతలు పాల్గొన్నారు,

జిల్లాలో 200 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు

కంద నూలు : సర్దుబాటు చేసిన పాఠశాలలో విధుల్లో చేరకుంటే అట్టి ఉపాధ్యాయులపై సిసిఏ నిబంధన ప్రకారం క్రమశిక్షణ చర్యలు డీఈవో గోవిందరాజులు నాగర్ కర్నూలు జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా ఉన్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు, ఆదేశాల మేరకు జిల్లాలో 200 మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన పాఠశాలలకు సర్దుబాటు ఉత్తర్వుల ప్రకారం వెంటనే విధుల్లో చేరాలని డీఈఓ గోవిందరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వైద్యాధికారి డాక్టర్ స్వప్న వర్షాకాల పరిస్థితులలో తీసుకోవలసిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జోన్స్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, నవ్య, వరలక్ష్మి ,రజని ,సాయి బాల, రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉన్ని కృష్ణన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ వీఆర్ఏలు కృతజ్ఞతలు

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘ చెర్మన్ దామోదర్ నవనీత ,ఉదయ్ కుమార్ రాజు ,రాము, బాలస్వామి, యాదగిరి, రాములు, మహేష్, ఆంజనేయులు, జంగమ్మ వున్నారు.

తెలకపల్లి :మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ , ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో వీఆర్ఏ రాష్ట్ర నాయకులు అశోక్. రాము ఇబ్రహీం సుల్తాన్ సైదులు సత్యం, మహమూద్, యాదయ్య ,శీను తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని పనిచేస్తున్న వివిధ గ్రామపంచాయతీ లోని వీఆర్ఏలపై కనికరించి పే స్కేల్ జీవోను అమలుపరిచిన సందర్భంగా వీఆర్ఏ జేఏసీ నాయకులు సీఎం కేసీఆర్ కు పూలమాలవేసి పాలాభిషేకం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలోని మండల వీఆర్ఏ జేఏసీ అధ్యక్షులు సి సలేశ్వరం ఉపాధ్యక్షులు హుస్సేన్ కార్యదర్శి ఆంజనేయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓల సేవలపై సమావేశం

బల్మూరు : బిఎల్ఓ లు ఓటరు గుర్తింపు నమోదు వంటి సేవలపై తహసిల్దార్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిస్టియా నాయక్ మాట్లాడుతూ.. బిఎల్వోలు ఇప్పటికే ఓటర్ లిస్టు పరిశీలించారు..బిఎల్ఓ లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సమావేశంలో అధికారులు వివరించారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి వితరణ

తెలకపల్లి : ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడా సామర్థ్య నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కారువంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జంబుల సతీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20వేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని ఫౌండేషన్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు జంబుల సతీష్ రెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జె ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జంబుల సతీష్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు జగన్ సర్పంచ్ గాజుల లక్ష్మీదేవి స్వామి ఉప సర్పంచ్ అమరేందర్ రెడ్డి ఎంపిటిసి నారాయణమ్మ ఎస్ఎంసి చైర్మన్ పులికాశన్న పాల్గొన్నారు.

తెలంగాణ క్లస్టర్ స్థాయి క్రీడా సమ్మేళనం

బిజినేపల్లి : మండలంలోని వట్టెం నవోదయ విద్యాలయంలో తెలంగాణ క్లస్టర్ స్థాయి క్రీడల సమ్మేళనం ఈ నెల 27,28 తేదీలలో వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు. ఖోఖో,బ్యాడ్మింటన్, చెస్,యోగ,కబడ్డీ,టేబుల్ టెన్నిస్ తదితర క్రీడలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నవోదయ విద్యాలయాల క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో వివిధ క్యాటగిరిలలో ఉత్తమ ప్రతిభావంతులైన క్రీడాకారులను రీజనల్ స్థాయికి ఎంపిక చేసి పంపుతామని ఆయన చెప్పారు.దాదాపు 400 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొంటారు.

ఎన్నికల ఓటరు జాబితాను జూలై 27 లోగా పూర్తి చేస్తాం : కలెక్టర్

నవతెలంగాణ కందనూలు



ఎన్నికల ఓటరు జాబితా రూపొందిం చడంలో భాగంగా వచ్చిన ఫారం,6,7,8 లను జూలై 27 లోగా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగా వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను జూలై 27 లోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గడువు విధించిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఓటరు నమోదు కొరకు ఫారం 6, పేర్లు తొలగించడానికి ఫారం 7, మార్పు చేర్పులు కొరకు ఫారం - 8 వెరసి 25,386 దరఖాస్తులు రాగా నేటి వరకు 17,494 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన 7892 దరఖాస్తులు బి.ఎల్. ఒ ల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి అయ్యిందని, ఆపరేటర్ లాగిన్ పోర్టల్ లో ఉన్న దరఖాస్తులు అన్ని జూలై 27 లోగా పూర్తి చేస్తామని తెలిపారు. తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు గాను బి.ఎల్.ఓ లకు శిక్షణ ఇవ్వడం పూర్తి అయిందని తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఎఫ్. ఒ రోహిత్ గోపిడి, అచ్చంపేట ఆర్డీవో గోపిరాం, ఎలక్షన్ సెక్షన్ సుపరిండేంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్టా చట్టం - 2023 సవరించిన నిబంధనలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలీ.


తెలంగాణ రాష్ట్ర వాల్టా చట్టం - 2023 సవరించిన నిబంధనలను నాగర్ కర్నూల్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. కేంద్ర భూగర్భ జల మండలి మార్గనిర్దేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం వాల్టా చట్టం లో మార్పులు చేర్పులు చేసి భూగర్భ జలాల వెలికితీతను క్రమబద్ధీకరించేందుకు, నియంత్రించడానికి నూతన మార్గనిర్దేశాలు జారీచేసింది. దీనిని జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం ఉదయం ఐ.డి.ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు, వాణిజ్య పరంగా మంచినీరు సరఫరా చేసేవారు,వాటర్ ప్లాంట్, మైనింగ్ మౌళిక సదుపాయాల ప్రాజెక్టులు వంటివి బోర్లు వేసుకోడానికి తప్పనిసరిగా గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పీజో మీటర్లు సైతం ఏర్పాటు చేయించుకోవాలని తెలిపారు. నవీకరించిన వాల్టా చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు పరిచేందుకు విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. కమిటీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, సంబంధిత తహాశీల్దార్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, డి.ఆర్.డి. ఒ, జిల్లా భూగర్భ జల అధికారి, విద్యుత్ శాఖ నుండి ఒక అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జి.యం. ఇండస్ట్రీస్ రవి కిరణ్, డి.పి. ఒ కృష్ణ, జిల్లా భూగర్భ జల అధికారి రమాదేవి, పిడిడిఆర్.డి. ఒ నర్సింగ్ రావు, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సి.పి. ఒ భూపాల్ రెడ్డి, ఎ.డి. మైన్స్ అధికారి నగేష్, ఈ. ఈ ఇరిగేషన్ పార్థ సారధి, విద్యుత్ శాఖ డి. ఈ. రవి కుమార్, భూగర్భ జల శాఖ నుండి మాథ్యూస్, లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ అచ్చంపేట శ్రీహరి రాజు, కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్త రఫ్ చేయాలి

- దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి
- నిరసనలో ప్రజా సంఘాల నాయకులు



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర సిపిఐ, సిపిఎం జిల్లా సమితిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాలు చేశారు. కార్యక్రమంలో ఏం బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి, పర్వతాలు,మాట్లాడుతూ, మణిపూర్‌లో రాష్ట్రంలో చెలరేగిన అల్లర్లు దాదాపు 82 రోజులుగా రగులు తున్నాయి, అటవీ సంపద కొల్ల గొట్టడంలోనూ మెయితీలే ముందుంటారు. నరికిన చెట్లను మెయితీ అధినేతలు కొనుగోలు చేస్తారు.కుకీలు దీని నుంచి చిన్న మొత్తాన్ని పొందు తారు.ఈ అడవిని మెయితీ వ్యాపారులు స్వాధీనం చేసుకోవాలని కుట్ర పన్నుతున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవ గౌడ్,మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, కృష్ణాజీ, మారేడు శివశంకర్, బండి లక్ష్మీపతి, సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు జి



అశోక్,,సిపిఐఎం టౌన్ నాయకులు రామయ్య, నరేందర్‌రెడ్డి సత్యనారాయణ రాజు,రామయ్య, సిపిఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపీచారి, శేఖర్, శ్రీనివాసులు,

బల్మూరు : బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్య నాయక్ ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్దం సైదులు ఆధ్వ ర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, డివైఎఫ్ఐ సీపీఐ(ఎం) నాయకులు రాములు, నరేష్, ఫయాజ్, శివ, అమరేందర్, వెంకటమ్మ పార్వతమ్మ, నరేష్, వీరయ్య పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్, సీఐటీయూ నాయకులు, మొగులూరు జనార్ధన్ వెంకటయ్య లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని కోడేరు బస్టాండ్ దగ్గర సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి నరసింహ ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎస్. శ్రీను వి.రవి ఎస్ నరసింహ డి. శివయ్య, చంద్రమౌళి, లక్ష్మయ్య , శ్రీకాంత్, జనుంపల్లి శివ ,కాకం బాలస్వామి, వెంకటస్వామి, కృష్ణయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్ :మణిపూర్ మహిళలపై జరిగిన హత్యాచారాలను ఖండిస్తూ వామపక్ష పార్టీలు సిపిఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను కొల్లాపూర్ ఎన్టీఆర్ చౌరస్తాలో దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శివ వర్మ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తారా సింగ్ ,సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ సిపిఐ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్, ఆవాస్ సంగం అధ్యక్షుడు సలీం ,కజమైనదిన్, రమేష్, దామోదర్, వెంకటేష్, శ్రీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో తసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి ఈశ్వర్ ,ఐద్వా మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అరుణ, లావణ్య, లక్ష్మి, చిట్టెమ్మ, లక్ష్మి, పార్వతమ్మ రమాదేవి, చిట్టెమ్మ, గోవిందమ్మ, శ్రీనివాసులుసిపిఎం పార్టీ మండల నాయకులు హన్మంతు, బండారు శ్రీనివాసులు, కృష్ణ ,రాము, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ నాయకులు
- బిక్షాటన చేసిన కార్మికులు
- కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా నాగర్ కర్నూల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వర్దం పర్వతాలు సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వార్ల వెంకటయ్య మండల కార్యదర్శి అశోక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సీపీఐ జిల్లా నాయకులు కేశవులు గౌడ్ , గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ కురుమయ్య, కాసిం రాము యూసుఫ్ బాలస్వామి కృష్ణయ్య వెంకటయ్య శివ, బాలస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

తెలకపల్లి : మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు రాష్ట్ర రైతు సంఘం కమిటీ నాయకులు గోపాస్ లక్ష్మణ్ తెలిపారు. జిపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని లేదంటే ఈనెల 27న ప్రభుత్వ తీరుకు నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఊరుకొండ : ఊరుకొండ మండలంలో కొనసాగుతున్న సమ్మె శిబిరంలో పంచాయతీ కార్మికులు వర్షంలో సైతం సమ్మె కొనసాగిస్తున్నారు ఊరుకొండ మండల గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పరశురాములు మద్దతు తెలిపారు.కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి:మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్లు 20 రోజులుగా సమ్మె చేస్తా ఉన్న ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోపాల్ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, లక్ష్మి, పెంటమ్మ, సాలమ్మ, ఈశ్వర్, చందు, చిన్నమ్మ, అమ్ములమ్మ, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో పారిశుద్ధ కార్మికులు 20వ రోజు నిరసన సందర్భంగా బిక్షాటన చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బి రాములు , ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎం శేఖర్ ,సహ కార్యదర్శి ఎండి కాజా, కోశాధికారి ఏసు, శ్రీనివాసులు, మండల గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.



విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం:ఎస్ఎఫ్ఐ



కొల్లాపూర్ : పెండింగ్ లో ఉన్నటు వంటి స్కాలర్‌షిప్ ఫీజు రియం బర్స్మెంట్ విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం. తారా సింగ్ మంగళవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం. తారా సింగ్ మాట్లాడుతూ విద్యాసంస్థలను ప్రారంభమై రెండు నెలలు గడుస్తా ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా హాస్టల్లో గాలికి వదిలేసిందని వారన్నారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తరుణ్ రామకృష్ణ మండల అధ్యక్షురాలు కృష్ణవేణి మండల కమిటీ సభ్యులు సత్తి శ్రీకాంత్ వెంకటేష్ చందు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్స్పైర్ అవార్డ్స్ ఆన్‌లైన్ నామినేషన్ పై సైన్సు ఉపాధ్యాయులకు అవగాహన

నవతెలంగాణ- కందనూలు

లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నాగర్ కర్నూల్ నందు నాగర్ కర్నూల్ తాలూకాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, రెసిడెన్షియల్ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్స్ ఆన్‌లైన్ నమోదుపై జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. ఇన్స్పైర్ నామినేషన్ల చివరి తేదీ ఆగస్టు 31వ తేదీ అయినప్పటికీ జులై 31వ తేదీ లోపు విద్యార్థులు నామినేషన్లు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు విధిగా పాల్గొనాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్పుద్దిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య సైన్స్ గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కందనూలు గడ్డ మీద నీలి జెండా ఎగిరేస్తాం

బిజినేపల్లి : మండలం గుడ్లనర్వ గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. 100 వ బూత్ అధ్యక్షునిగా వస్పరి రాము మదాసి కురువ,101 వ బూత్ అధ్యక్షునిగా లేట్ల శివకృష్ణ,102 వ బూత్ అధ్యక్షునిగా మండలి మల్లేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అసెంబ్లీ బీఎస్పీ పార్టీ ఇంచార్జి బోనాసి రాంచందర్ బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్, ప్రధానకార్యదర్శి వట్టేపు శివకృష్ణ, జిల్లా కన్వీనర్ వట్టేపు వెంకటేష్, లేట్ల శివకృష్ణ, లేట్ల శ్రీహరి, గౌస్, ఇమ్రాన్, చాంద్ పాషా, ఆటో ఖాజా, కొడిదల రమేష్, వట్టేపు వట్టెం హరిహరన్ లేట్ల ప్రణయ్ వట్టెం శివ వెంకటస్వామి,పాల్గొన్నారు

టీఎస్ పీఆర్‌టీయూ సభ్యత్వాల నమోదు

నవతెలంగాణ పెంట్ల వెల్లి

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జటప్రోల్ ,మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలపురం,ప్రాథమిక పాఠశాల జటప్రోల్‌లో టీఎస్ పీఆర్‌టీయూ సంఘ నాయకులు సభ్యత్వాలు నమోదును చేయించారు. కార్యక్రమంలో టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోట్లపల్లి నాగరాజు మండల అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాసులు, సభ్యులు గురునాథరావు, మోహన్ రాజు, సాదిక్,ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలి

పెద్దకొత్తపల్లి : రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిడిఆర్డిఏ నర్సింగ్ రావు అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నకార పాముల గ్రామంలో రోడ్డుపై మొక్కలు నాటినీరు పోశారు. అదేవిధంగా ఆదిరాల గ్రామంలో అవే న్యూ ప్లాంటేషన్ మొక్కలను పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య,ఏపీఓ మంజుల, రామ్మోహన్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, చిన్న కారు పాముల సర్పంచ్ పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆదిరాల సర్పంచ్ భాగ్యమ్మ కురుమయ్య, కూలీలు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

తిమ్మాజిపేట : మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో మంగళవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి తూడుకుర్తి వారి ఆధ్వర్యంలో అప్పాజీపల్లి గ్రామపంచాయతీలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ జల్లి తిరుపతమ్మ సింగల్ విండో వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి నాయకులు స్వామి రమేష్ హాస్పిటల్ సిబ్బంది వెంకటయ్య శ్రీదేవి నవ్య పంచాయతీ కార్యదర్శి సంధ్య బాలస్వామి బాలస్వామి వున్నారు

నూతన ఎస్సైని కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

బల్మూరు : మండల కేంద్రం బలుమూరు పోలీస్ స్టేషన్కు నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన శేఖర్ రెడ్డిని మంగళవారం సీపీఐ(ఎం) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు రాజకీయ నాయకులుగా తమ వంతు సహకారం ఇవ్వాలన్నారు. ఎస్సైని కలిసిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ , నాయకులు లాల్ అహ్మద్ ,ఆంజనేయులు, మాసయ్య ,బాబర్ తదితరులు ఉన్నారు.

29న "వీరులు వైద్యులు విధ్వంసులు" పుస్తకావిష్కరణ

కందనూలు : ప్రముఖ రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ రచించిన "వీరులు వైద్యులు విద్వాంసులు" అనే పుస్తకావిష్కరణ సభ ఈనెల 29న విజయవాడలోని గాంధీనగర్ శ్రీరామ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు కవి వనపట్ల సుబ్బయ్య తెలిపారు. సభకు సభాధ్యక్షులుగా ప్రముఖ పాత్రికేయులు రచయిత అన్నవరపు బ్రహ్మయ్య సభను నిర్వహిస్తారు.ఈ పుస్తకాన్ని రాజ్యసభ సభ్యులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ కుమారుడు రామనాథ్ ఠాగూర్ ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ పుస్తకాన్ని నాగర్ కర్నూలుకు చెందిన ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య పుస్తక పరిచయ సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రముఖ కవి విమర్శకులు లక్ష్మీ నరసయ్య,వెంకటేశ్వర్లు, రాపోలు సుదర్శన్, సత్యనారాయణ తదితరులు గౌరవ అతిథులుగా హాజరవుతారని తెలిపారు

ఆర్థిక సహాయం అందజేత

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావు ,కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామానికి చెందిన 2వా వార్డు సభ్యురాలి నూర్జహాన్ బేగం గారు అనారోగ్యకారణలతో మరణించారు.విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావులి గారు నూర్జహాన్ బేగం గారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ,వారి కుటుంబానికి 5000/-రూపాయల ఆర్థిక సహాయం కొల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. కొల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం నాయుడు, కొల్లాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మౌలాలి ,సోమశిల గ్రామ పార్టీ అధ్యక్షులు కురుమయ్య , గ్రామ కాంగ్రెస్ నాయకులు వహిద్ ,గ్రామ యువజన కాంగ్రెస్ ఉపా అధ్యక్షులు గొల్ల శ్రీనివాసులు, ఉస్మాన్ పాషా,నార్లపూర్ గ్రామ రాము,గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలోని వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ గుజ్జుల మల్లేష్ నాయుడు ,సెక్రటరీ ప్రసన్న ,రమేష్, ప్రశాంత్ ,బంగారయ్య ,మద్దిలేటి ,లలిత, సోమేశ్వరి, చెన్నయ్య, రాముడు, నరసింహ. కాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'మతిస్థిమితం కోల్పోయిన ఉప్పునుంతల బీఆర్ఎస్ నేతలు '

ఉప్పునుంతల : మతిస్థిమితం కోల్పోయిన ఉప్పునుంతల బి ఆర్ స్ పార్టీ నేతలని యువజన కాంగ్రెస్ మండల ఇంచార్జి శేఖర్ గౌడ్ ఆరోపించారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ముఖ్య ఉద్దేశం ఏమనగా గ్రామ అభివృద్ధి పై మా నాయకుడు కట్ట,అనంత రెడ్డి గారిపై స్థానిక బీఆర్ఎస్ నాయకులు లేని పోనీ ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. గ్రామాల్లో పనులకు బిల్లులు రాక సర్పంచులు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.అలాంటి సంఘటనలు మీకుగాని, మీ ప్రభుత్వం నికి గాని కనిపిస్తాలేవా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య,బొల్లే లక్ష్మయ్య,నర్సయ్య,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఆటో డీ ఒకరి మృతి

పెద్దకొత్తపల్లి : ఆర్టీసీ బస్సు, ఆటో డీ కొట్టడంతో గడ్డికోపుల రాముడు(43) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పెద్దకొత్తపల్లి మండలం కొత్తపేట రోడ్డుపై చోటుచేసుకుంది. ఎస్సై రాజు యాదవ్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రానికి చెందిన రాములు అనే వ్యక్తి కూరగాయలు తీసుకురావడానికి తన ఆటో గలదానిని తానే నడుపుకుంటూ కొల్లాపూర్ కు వెళుతుండగా మార్గమధ్యలో అందాద 05:30 గంటల సమయంలో కొత్తపేట స్టేజి దగ్గర ఎదురుగా కొల్లాపూర్ నుండి హైదరాబాద్ పోతున్న ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో రాముడు తలకు బలమైన రక్త గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినాడు ఎస్సై రాజు యాదవ్ తెలిపారు. అతనికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారని భార్య చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు యాదవ్ తెలిపారు.

కార్యకర్త కుటుంబానికీ రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేత : ఎమ్మెల్సీ

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కుందారం తండాకు చెందిన శేషన్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నమ్ముకున్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో శేషన్ నాయక్ కుటుంబానికి మంగళవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వ్యక్తిగతంగా రూ .5 లక్షల ఆర్థిక సాహాయం గా చెక్కును శేషన్ భార్య పద్మావతి ,పిల్లలు దినేష్, కార్తిక్ లకు అందజేశారు. అలాగే శేషన్ కుమారులకు బ్రిలియంట్ విద్యాసంస్థలో చదువుకోవటానికి అండగా అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్సీ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు కు హామీ ఇచ్చారు. ఉంటానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో గోపి నాయక్, బిచ్యా నాయక్ , కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై "పోస్టర్ తయారీ పోటీలలో విద్యార్థి పతిభ

తెలకపల్లి : మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి కే భవానికి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గల జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన" జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై "పోస్టర్ తయారీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా ప్రధమ బహుమతి పొందినట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి కే భవానిని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అభినందించి ప్రధమ బహుమతితోపాటు ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతిని అందజేశారు. భవాని నీ స్థానిక సర్పంచ్ సి వెంకటరెడ్డి, మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్, పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ విద్యార్థులు విద్యాభిమానులు అభినందించారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
బుధవారం 26 జులై 2023

సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలి

• తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్



జోగులాంబ గద్వాల : ఎర్ర తెగులు సోకి నష్టపోయిన నడిగడ్డ ప్రాంత సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ. సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్ర తెగులు సోకి నష్టపోయిన సీడ్ పత్తి రైతుల తదితర సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోవ్యవసాయ శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్(జెడిఎ)విజయ్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎర్ర తెగులు సోకడం వల్ల రైతులు వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని, ఒక్కో రైతు వేలు, లక్షల్లో పెట్టుబడులు పెట్టి పెద్దమొత్తంలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటనష్టంపై సమగ్రంగా విచారణ చేపట్టి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం, కంపెనీలతో మాట్లాడి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జంగారెడ్డి, మూడో శోభన్ ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, రైతు సంఘం జిల్లా నాయకులు వీవీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పాలకులు స్పందించాలి

• ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి



జోగులాంబ గద్వాల : మణిపూర్ మారణహోమంపై పాలకులు స్పందించాలని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి కోరారు. మంగళవారం మణిపూర్ మారణహోమం పై గద్వాల జిల్లా కేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక నిర్వహణలో టీఎన్జీఓ భవనంలో జిల్లా కన్వీనర్ ఎండి.ఇక్బాల్ పాషా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి , డీటీఎఫ్ నాయకులు వామన్ కుమార్ పాల్గొని మణిపూర్ దుర్ఘటన పూర్వాపరాలనూ కర్తవ్యాలనూ వివరించారు. బీజేపీ పాలనలో అచ్ఛేదిన్ వస్తాయని చెప్పిన పాలకులు మణిపూర్లో కూకీ ప్రజలపై మహిళలపై కొనసాగిస్తున్న పాశవిక దాడులూ , సామూహిక అత్యాచారాలూ , గృహదహనాలూ, చర్చీల విధ్వంసాలూ చేస్తూ , రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామిక విలువలు, సంస్థలూ ధ్వంసం చేసి తన రహస్య ఎజెండా అయిన హిందుత్వ మనుధర్మ రాజ్య స్థాపనా, వివక్షా విలువలు ప్రతిష్టించే కుట్రల్లో భాగంగా దాడులకు తెగబడిందని అన్నారు.సహజవనరులను దేశ, విదేశీ కార్పొరేట్ శక్తుల పరం చేయడానికి ఈశాన్య భారతంలో ప్రజలను రక్తమడుగుల్లో ముంచుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల ,రాజకీయ పార్టీల నాయకులు సీపీఐ ఆంజనేయులు , టీపీఎఫ్ ప్రభాకర్, సీఎల్‌సీ సుభాన్ , బీఆర్ఎస్ హుస్సేన్ , రైతు సంఘం నాయకుడు గోపాలరావు , గోపాల్ యాదవ్ , ఫయాజ్ మౌలానా , పాస్టర్ అశోక్ కుమార్ , డానియెల్ , జాన్ మఖ్బూల్ , అబ్దుల్ బాబు ,ఎమ్మార్పీఎస్ నాయకులు రహమతుల్లా ,వామన్ కుమార్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సంఘటనకు .. కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలి

• సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ



అలంపూర్ : మణిపూర్ సంఘటనకు పూర్తి బాధ్యత కేంద్రం వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే.ఈదన్నలు డిమాండ్ చేశారు. మంగళవారం మణిపూర్ సంఘటనకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వం వహించి, అక్కడ శాంతి నెలకొనే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అలంపూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద సీఐటీయూ, రైతు సంఘం, కేవీపీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మణి పూర్ సంఘటన అక్కడి బీజేపీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, ఆ పార్టీ అను బంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్ రెండు ప్రధాన జాతులు కుకీలు , మేయితీలు మధ్య మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టడం వల్ల జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సవత్సరాల కాలంలో దళితులపై, ముస్లిం లపై దాడులు హత్యలు, అత్యాచార సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో బీజేపీని అధికారంలోకి రాకుండా చూడాలని ప్రజలకు విన్నవించారు. కేంద్రప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మాలిక్, చిన్నరాయుడు, లాలన్న, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి అయ్యప్ప, కమలాకర్, నగేష్, కార్మికులు చిన్న నరసింహ, నాగేశ్వరమ్మ, సుజాతమ్మ, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నిరసన



ఉండవల్లి : మణిపూర్ ఘటనలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ.. కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మానవపాడు ,ఉండవెల్లి మండల కేంద్రాల్లో నిరసన ర్యాలీచేపట్టారు.కేవీపీఎస్, సీఐటీయూ నాయ కులు రాజు వెంకటేశ్వర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటల పరిశీలన

జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటల విస్తరణ పథకంలో భాగంగా మంగళవారం గద్వాల్ మండలంలోని బీరోలు గ్రామంలో రైతు రమేష్ నాయుడు పొలంలో 6 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు సరోజమ్మ , రమేష్ నాయుడు , జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎం.ఎ అక్బర్. గద్వాల్ మండల వ్యవసాయ అధికారి ప్రతాప్, గద్వాల డివిజన్ ఉద్యాన అధికారి శ్రీనివాస్ ఆచారి, గద్వాల మండల ఆయిల్ పామ్ అధికారి శశిధర్ గౌడ్. ,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరి, సర్పంచ్ ,ఎంపీటీసీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు చేపట్టాలి

• జిల్లా సమన్వయకర్త బీజ్వార్ మహేష్ గౌడ్

మక్తల్ : జక్లేర్ చెరువు కట్టపై రహదారికి మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బీజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని జక్లేర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువు కట్టపై రహదారి గోతులు పడి ప్రమాదాలు జరుగుతున్న అటువైపు అధికార యంత్రం చూడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రహదారిపై నిరంతరం వందల వాహనాలు అటు అంతర్రాష్ట్ర రహదారి పైనుంచి ఉమ్మడి జిల్లా కేంద్రం మీదుగా హైదరాబాద్, నియోజకవర్గ కేంద్రంతో పాటు రాయచూరుకు రాకపోకలు కొనసాగిస్తుంటారని, అటు గద్వాల జిల్లాకు, ఇటు జిల్లా కేంద్రమైన నారాయణపేటతో పాటు కర్ణాటక ప్రాంతానికి వెళ్తుంటా రన్నారు. తక్షణమే ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని, లేనిచో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఎన్ తిరుపతి, రాజా గౌడ్, సప్పటి చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం నారాయణపేటలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ ప్రీ స్కూల్‌ను తనిఖీ చేశారు. కేంద్రంలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ లో మొత్తం 80 మంది పిల్లలు ఉండగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతినెలా సమావేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని అన్నారు. కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విషపురుగులు సంచరించకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏ ఏ సమయాలలో ఎంతమందికి పౌష్టికాహారం అందజేస్తున్నారనే విషయమై అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ టీచర్లు సమయానికి కేంద్రాన్ని తెరిచి విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ వేణుగోపాల్, సీడీపీఓ జయ, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్



ఉండవల్లి : సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మానవపాడు మండలంలోని పత్తి రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పత్తి ధర లేకపోవడం వలన సీసీఐ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను రైతులు కాంతరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, పవన కోరారు.గతంలో పత్తి విత్తనాలు నాణ్యత లేకపోవడంతో తీవ్రంగా నష్టాలపాలయ్యామని పేర్కొన్నారు. ఈ సారి పత్తి తక్కువ శాతం రైతులు సాగు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం మన గ్రోమోర్ సెంటర్లోని విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ అమ్మకూడదని ఈ నామ్ ద్వారా ఎరువులు విక్రయించాలని సూచించారు. ఎక్కడైనా ఎక్కువ దారులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, వ్యవసాయ సంయుక్త అధికారి సక్రియనాయక్ సూచించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి రోగులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాల ప్రభావంతో అనారోగ్యాల భారిన పడే అవకాశం ఉన్నందున సకాలంలో వైద్యసేవలు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని కాన్పులో వార్డు రికార్డులు, పరిసరాలను పర్యవేక్షించారు. ఆరోగ్య కేంద్రంలో శిథిలమైన భవనాల నిర్మాణాల కోసం ఎస్టిమేంట్ వేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. త్వరలో ఆరోగ్య కేంద్రంలో సమస్యలు తలేత్తకుండా చూడాలని వైద్యులకు సూచించారు. మన ఊరు మన బడి పథకం కింద జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదనపు గదులు , మరుగుదొడ్ల మూత్రశాలలో వంటి వాటితో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముందుగా మూత్రశాల, మరుగుదొడ్ల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మనఊరు – మనబడి కింద ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి సమస్యలపై ఆరాతీశారు. పాఠశాల పరిస్థితి పరిశీలించి ఆమె అసంతృప్తిని వ్యక్తం చేశారు.పంచాయతీరాజ్ శాఖ అధికారులను పిలిచి వీలైనంత త్వరలో పాఠశాల ఆవరణ మొత్తం సీసీ బెడ్ వేసి గదులు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు అన్నీ వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎనిమిదవ విడత హరితహారం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల నమోదుపై బీఎల్ఓలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లోనూ ఓటర్లు తప్పిపోకుండా నివేదిక అందజేయాలని ఆదేశించారు. పలు సమస్యలపై రైతులు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అంద జేశారు. అండర్ డ్రైనేజీ రైల్వే బ్రిడ్జీతో రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు సౌలభ్యం కోసం గోడను తొలగించాలని రైతులు ఫిర్యాదు చేశారు. మానపాడు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు దుస్థితి అధ్వానంగా ఉన్నదని, రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు , తాహసీల్దార్ యాదగిరి, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి , వైద్యులు బేగం ,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు , సర్పంచ్ హైమవతమ్మ , విద్యా కమిటీ చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు , స్థానికులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

• తెలంగాణ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు • గుండుమాల్‌లో తపస్ నిరసన





కోస్గి : ఉపాధ్యాయ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పీఆర్సీని కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా మధ్యంతర భృతిని త్వరగా ప్రకటించి అనుకూలమైన పీఆర్సీని అందించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం గుండుమాల్ మండల అధ్యక్ష , కార్యదర్శులు రవీందర్‌నాయక్, అనంతయ్య కోరారు. మంగళవారం అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను పరిష్కరి ంచాలని కోరుతూ గుండుమాల్‌లో నిరసన తెలిపి తహసీల్దార్ పాండు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తితో సమస్యల సాధన కోసం ఉద్యమమే అసలైన మార్గమని అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని,317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు మనోహర్, నరేష్, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, భారతి,అలేఖ్య ,నస్రీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

మక్తల్ : ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం మక్తల్ మండల కేంద్రంలో నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు నాగార్జున, ప్రహ్లాద్ మిగతా నాయకులు దత్తురావ్ నర్సింహులు, రాకేష్, వనజ, శ్వేత, వెంకట్రాములు, ఆంజనేయులు, బాలప్ప, సునీల్, నరేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

29న నిరసన దీక్ష ..

హైదరాబాద్ ధర్నాచౌక్లో ఈ నెల 29 న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని సంఘం బాధ్యులు శ్రీశైలం, డెవిన్, సాయిబాబా, జగదీశ్, కుర్మయ్య, భవ్యశ్రీ, అరుణ, నందిత పిలుపునిచ్చారు. మంగళవారం మక్తల్ ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట హైదరాబాద్ ధర్నాచౌక్ నిర సన దీక్ష వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ , ఉపాధ్యా యులను ఇబ్బందులకు గురిచేసిన జీవో 317 ను సవరించి, స్థానికత ఆధారంగా బదిలీలు చేపట్టాలన్నారు. నిరసన దీక్షలోబఎ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పరందాములు, హైమా వతి, రవీందర్, సూర్య చంద్ర, వెంకటస్వామి, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని కాపాడాలి

• బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్



ధన్వాడ : కబ్జా గురవుతున్న క్రీడా మైదానాన్ని కాపాడాలని బీఎస్పీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిపై గొప్పలుగా మాట్లాడే బీఆర్ఎస్ నాయ కులు కళ్లముందు కబ్జాలు జరుగుతుంటే నోరు మెదపరెందుకని ప్రశ్నించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని ధన్వాడ తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సర్వే రిపోర్టును బయట పెట్టకుండా అధికార పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ క్రీడా మైదానాన్ని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అధికార పార్టీకి ఏజెంట్లుగా మారారని ఆరోపించారు. తహసీల్దార్‌కి ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ ,రెవెన్యూ అధికారులు ప్రజల సమస్యపైనా.. లేకా ఎవరి కోసం పని చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే క్రీడా మైదానం సర్వే హద్దులను నిర్ధారించి అక్రమ నిర్మాణాలకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని క్రీడా మైదానాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, బీఎస్పీ నాయకులు అశోక్, వెంకటయ్య యాదవ్, బాల్ చందర్ , అధ్యక్షుడు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబర్చాలి

• షీ టీం పోలీసులు

నారాయణపేటటౌన్ : విద్యార్థులు చిన్నతనం నుంచి చదువుపై శ్రద్ధ కనబరచాలని షీ టీం పోలీసులు పేర్కొన్నారు. ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో జిల్లా షీ. టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ చేస్తే షీ. టీమ్ నంబర్ 87126 70398 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజ్, సమీనా, లాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోస్గి : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం విద్యాశాఖ అందిస్తున్న ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలని ముశ్రీఫా ఉన్నత పాఠశాల జీహెచ్ఎం రాములు ఆకాంక్షించారు. మంగళవారం మండలంలోని ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఉచిత దుస్తులు, మధ్యాహ్నం భోజనం పాఠ్యపుస్తకాలు అందిస్తున్న ప్రభుత్వం ఈ ఏడాది నోటు పుస్తకాలను కూడా ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతిరోజు తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించి చక్కగా చదువుకునేటట్లు సహకారుంచాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు పుల్లప్ప ఉపేందర్ బాలకృష్ణ మల్లేశం మాధవరెడ్డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి అభిషేకం, అర్చన

మక్తల్ : అధిక శ్రావణమాసం పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళ సంఘము ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీలోని వాసవీ మాత దేవాలయంలో మంగళవారం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, ప్రతి ఇంటి నుంచి 108 మంది మహిళలు 108 రకాలు, పూలు, పండ్లు, రవికలు, చీరలు, బాదం, కాజు,చెర్రీ పండ్లు తదితర వాటితో అమ్మవారికి అర్చన చేశారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ జిల్లా అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, కోశాధికారి అగ్గర్ రేఖ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కల్వల్ ప్రసన్న,మహిళ సంఘం అధ్యక్షురాలు బోరిశెట్టి పద్మ, కార్యదర్శి మనసాని సరళ, కోశాధికారి వడ్వాట్ సుజాత,కొత్త విజయలక్ష్మి, దేవి, శారద,ఉషారాణి,ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాణిజ్య కమిటీ వైస్ చైర్మన్ కట్ట సురేష్, ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు బోరిశెట్టి భాస్కర్, కార్యదర్శి పోర్ల వెంకటేష్, కోశాధికారి మనసాని బాల ఆంజనేయులు, కొత్త జగదీష్, కట్ట శ్రీనివాస్, మనసాని వెంకటేష్, శ్రీనివాస్, జయరాములు, సత్యనారాయణ, ప్రదీప్, గురు, సుజిత్, రంజిత్, రాకేష్, నరహరిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యేకు సన్మానం

జోగులాంబ గద్వాల : మైనార్టీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు ఏ విధంగా ఇస్తుందో అదే తరహాలో మైనార్టీలకు కూడా లక్ష ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ధరూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటామని మైనార్టీ నాయకులు తరపున కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు విజయ్ రెడ్డి, నాగన్న , మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై వినూత్న రీతిలో నిరసన

ఉండవల్లి : మానపాడు మండల కేంద్రంలోని రోడ్డు బాగు చేయాలని కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్డుపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయంకు చేరుకొని తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ మండల కేంద్రంలో రోడ్డు అధ్వానంగా ఉన్నదని , గుంతలుగా ఏర్పడి నీరు నిల్వ చేరి చిత్తడిచిత్తడిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డుపై రాకపోకలు కొనసాగించేందుకు పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మండలకేంద్రంలోని రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపడ్తామని హెచ్చరించారు. క్రమంలో మాలిక్ ,భాష , రాజు , మధు పాల్గొన్నారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ

గట్టు : వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం గట్టు మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలోని అధికారులు, సర్పంచ్‌లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో శిథిలావస్థలో, పురాతన ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. అలాంటి కుటుంబాలను గుర్తించి పునరవాసం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పైకప్పులపై నీరు నిల్వ ఉండకుండగా చూడాలని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలను సురక్షితమైన భవనాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మల్టీ పర్పస్ సిబ్బందితో గ్రామంలో నీరు నిలువ ఉండకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అభిప్రా యపడ్డారు. తాగునీరు కలుషితం కాకుండా రోజువారిగా నీటి ట్యాంకులను పరిశీలించాలని,పైపులైన్లు ధ్వంసం కాకుండా చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉండటంతో గ్రామాల్లో దండోరా వేయించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చెన్నయ్య, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమం సా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జేఏసీ నాయకుడికి సన్మానం

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటి దొడ్డి మండలంలో వీఆర్ఏ సంఘం ఆధ్వర్యంలో వీఆర్ఏలకు పే స్కేల్ కొరకు పోరాటం కొనసాగించినటువంటి రాష్ట్ర జేఏసీ నాయకులు కో కన్వీనర్ ఎన్ గోవింద్‌ను మంగళవారం మండలంలోని వీఆర్ఏల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తూ వారికి ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని వీఆర్ఏలు సీఎంకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలనాయకులు కోకన్వీనర్ బీ గోపాల్,నర్సిములు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

గట్టు : కాంగ్రెస్ నాయకురాలు, జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య సమక్షంలో జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ క్యాంపు కార్యాల యంలో బోయల గూడెం, బలిగేరా గ్రామ బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు మంగళ వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కాంగ్రెస్ కండువ కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కుర్వతిమ్మప్ప, బోయ్య బత్తలయ్య, శేఖర్ గౌడ్, కే. భీముడు, కుర్వవీరేష్, ఆంజనేయులు, అమరావతి రాముడు, వేమరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ మాలలకు కేటాయించాలి

– మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను అన్ని పార్టీలు మాలలకు కేటాయించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మాల మహానాడు కార్యవర్గ సమావేశంను అలంపూర్ లో ఆ సంఘం కార్యాలయంలో మాల శ్రీనివాసుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో ప్రతి పార్టీ ఎమ్మెల్యే టికెట్ ను మాల మాజికవర్గ అభ్యర్థులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు ఆపాది పురుషోత్తం, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరీ వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి తుమ్మల రవికుమార్, బంగి లక్ష్మణ్, రాజాగోపాల్ , ఠాగూర్, తిమ్మప్ప, రజినిబాబు, పరశురాముడు, నడిపిబాబు, రాజు పాల్గొన్నారు.